





దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 282 శనివారం 25-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-



## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు

### -నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు తప్పవు



అమరావతి కర్నూలు సమీపంలో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆయన శుక్రవారం ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, తక్షణమే సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను వెంటనే గుర్తించి, వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని వైద్యారోగ్య శాఖకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లోనూ బస్సుల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ట్రావెల్స్ యాజమాన్యాలకు స్ట్రాంగ్

## జూబ్లిహిల్స్ బరిలో 58 మంది అభ్యర్థులు




### -నాలుగు లక్షల మంది ఓటర్లు

హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల్లో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల ప్రక్రియలు పూర్తయిన తర్వాత, చివరికి 58 మంది అభ్యర్థులు పోటీకి మిగిలారు. దాఖలైన నామినేషన్లతో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే అయినా ఈ నియోజకవర్గంలో ఇంత భారీగా పోటీలో ఉండటం ఇదే మొదటి సారి. అక్టోబర్ 14 నుంచి 16 వరకు జరిగిన నామినేషన్ల సమయంలో పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసారు. పరిశీలనలో చాలా నామినేషన్లు చెల్లకుండా పోయాయి. చెల్లిన వారిలో 23మంది ఉపసంహరించుకున్నారు. ఫలితంగా 58 మంది మాత్రమే పోటీలో ఉన్నారు. ఈ సంఖ్య గత ఎన్నికలతో పోలిస్తే గణనీయంగా ఎక్కువ.

మిగతా 2లో

# సీఎంను పట్టించుకోని మంత్రులు

## కేబినెట్‌పై రేవంత్ పట్టు కోల్పోయారా.?



హైదరాబాద్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రే కీలకం. ఆయన నియమించిన వారు మాత్రమే మంత్రులు. ఆయన విశ్వాసం కోల్పోతే మంత్రి పదువులు ఉండవు. అలాగే ముఖ్యమంత్రిపై విశ్వాసం కోల్పోయిన మంత్రులూ కేబినెట్‌లో ఉండలేరు. కానీ తెలంగాణ కేబినెట్ లో జరుగుతున్న పరిణామాలు చూస్తే అటు ముఖ్యమంత్రిపై నమ్మకం కోల్పోయిన మంత్రులు ఇటు ముఖ్యమంత్రి కూడా నమ్మక కోల్పోయిన మంత్రులు కనిపిస్తున్నారు. కానీ ఎవర్నీ ఎవరూ కదిలించలేకపోతున్నారు. దీంతో కేబినెట్ లో విబేధాలపై మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది.

**కేబినెట్ సమావేశాల్లో వాగ్వాదాలు జరుగుతున్నాయన్న ప్రచారం**

మంత్రి వర్గ సమావేశాల్లో సాధారణంగా ఏం జరుగుతుందనేది బయటకు రాదు. కానీ లీకుల ద్వారా ఇలా జరిగిందన్న విషయం మాత్రం చాలా మందికి తెలుస్తుంది. ముఖ్యంగా మీడియా ప్రతినిధులకు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతున్న సమయంలో కొన్ని కొన్ని అంశాల్లో మంత్రుల మధ్య వాగ్వాదం జరుగుతోందన్న ప్రచారం ప్రారంభమయింది. ఏ ఏ అంశాలపై అన్నదానిపై స్పష్టత లేదు కానీ మంత్రులు, ముఖ్యమంత్రి మధ్య కొన్ని విషయాల్లో అభిప్రాయబేధాలున్నాయని, ఈ కారణంగా దూరం పెరిగిందని చెబుతున్నారు. ఇటీవల జూపల్లి కృష్ణారావు నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ లో ఓ టెండర్ విషయంలో పెద్ద వివాదం రేగింది. దానికి సంబంధించిన ఫైల్ సీఎం వద్దనే ఉందని చెబుతున్నారు. ఈ వివాదంలో ఓ ఐఏఎస్ వీఆర్ఎస్ తీసుకుంటున్నారు.

**వరుస వివాదాల్లో మంత్రులు**

మంత్రులు వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సహచర మంత్రిని సీనియర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో కించ పర్చిన అంశం పెద్ద ఇష్యూ అయింది. ఆ మంత్రి హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. చివరికి పొన్నంతో క్షమాపణ చెప్పించారు. తర్వాత



## బీహార్‌లో ఎన్డీఏ గెలిస్తే మళ్లీ నితీషే సీఎం

### -ఎన్నికల ప్రచారంలో మోదీ హింటిచ్చేశారా.?

పాట్నా బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. సమస్తీపూర్‌లో జరిగిన ఎన్‌డీఏ ఎన్నికల మీటింగ్‌లో ముఖ్యమంత్రి నీతిష్ కుమార్‌ను సీఎం అభ్యర్థిగా పరోక్షంగా మోదీ ప్రకటించారు. నీతిష్ కుమార్ నాయకత్వంలో ఎన్‌డీఏ అన్ని ఎన్నికల రికార్డులను అధిగమించే విజయం సాధిస్తుందని ఆయన ప్రకటించారు. ఈ ప్రకటన ఆర్‌జేడీ-కాంగ్రెస్ సీఎం అభ్యర్థి గా తేజస్వి యాదవ్ ప్రకటించడానికి కౌంటర్ గా భావిస్తున్నారు. సమస్తీపూర్ భారతరత్న మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ స్వస్థలం. మొదట కర్పూరి ఠాకూర్ కుఆయన అయన అడుగుజాడల్లో పేదలు, వెనుకబడిన వర్గాలకు సేవ చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఈబీసీలను ఆకట్టుకోవడం ద్వారా బిహార్ ఓటర్లను ఆకర్షించాలని ప్రయత్నిస్తున్నారు. నితీష్ కుమార్ ఆరోగ్యంపై పుకార్లు వస్తున్న సమయంలో తేజస్వీ యాదవ్ బీజేపీ కూటమిపై సెటైర్లు వేస్తున్నారు. నితీష్ ను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని గెలిస్తే ఆయనే సీఎం అవుతారని ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ నితీష్ నేతృత్వంలోనే విజయం సాధిస్తామని ప్రకటించడం సంచలనంగా మారింది. బీహార్‌లో రెండు కూటముల మధ్య పోరు సాగుతోంది. మూడో పార్టీగా ప్రశాంత్ కిషోర్ జనసురాజ్ ఒంటరిగా పోటీ చేస్తోంది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో పూర్తి స్థాయిలో ప్రచార బరిలోకి దిగారు. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం కూడా కీలకంగా మారింది. 2020 ఎన్నికల్లో ఎన్‌డీఏ 125 సీట్లు గెలుచుకుంది, మహాగఠ్‌బంధన్ 110 సీట్లు సాధించింది. ఈసారి ఈబీసీలు

మిగతా 2లో



## కర్నూల్ బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

హైదరాబాద్ కర్నూలు బస్సు ప్రమాద ఘటన పైన తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో మరణించిన తెలంగాణ పౌరుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం తరఫున 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ను ప్రకటించింది. గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు సహాయం అందజేస్తామని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఇక కర్నూలు బస్సు ప్రమాద ఘటన పైన స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం చేయించేలాగా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కర్నూలు సమీపంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాద ఘటనలో బైక్ పై వెళ్తున్న వ్యక్తితో

మిగతా 2లో

## కర్నూల్ బస్సు ప్రమాదం కన్నీటిగాథలు




-కర్నూలు వద్ద

కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం

-ప్రమాదంలో 20 మందికి పైగా

ప్రయాణికులు సజీవ దహనం

-బైక్ ఢీకొట్టడంతో చెలరేగిన భారీ మంటలు



## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన

### తీవ్రంగా స్పందించిన జైశంకర్

## హైదరాబాద్ కు మహర్దశ

### -6 స్కై వాక్స్ కు రంగం సిద్ధం



2లో

## ఏపీలోనూ హైడ్రా తరహా కార్యాచరణ.?

### -పవన్‌తో రంగనాథ్ భేటీ



2లో

## ప్రభుత్వానికి కాసుల వర్షం

### -మద్యం దుకాణాల దరఖాస్తుల ద్వారా భారీగా ఆదాయం



దిన పత్రిక
తొలి సమయం
శనివారం 25 అక్టోబర్2025

# సీఎంను పట్టించుకోని మంత్రులు

వివేక్ తోనూ మరో మంత్రి లక్ష్మణ్ కుమార్ కు సరిపడలేదు.ఇక కొండా సురేఖ గురించి చెప్పాల్సిన పని లేదు. పదవి చేపట్టినప్పటి నుండి ఆమె వివాదాల్లోనే ఉన్నారు. ఇటీవల ఆమె కుమార్తె స్వయంగా ముఖ్యమంత్రి, ఆయన కుటుంబసభ్యులపై ఆరోపణలు చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో సీఎంతో అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ఇటీవల అలాంటి వారు కూడా సీఎం చుట్టూ కనిపించడం లేదు.

**మంత్రుల పనితీరునూ పట్టించుకోని ముఖ్యమంత్రి**

మంత్రులు ఇలా గాడి తప్పుతున్నా సీఎం రేవంత్ రెడ్డి పెద్దగా పట్టించుకోవడం లేదు. వారి పనితీరుపై లేధా వారు నిర్వహిస్తున్న శాఖల్లో పురోగతిపై ఇప్పటి వరకూ ఎలాంటి సమీక్షలు చేయలేదు. ఆయా శాఖల పనితీరునూ కనీసం పట్టించుకోవడం లేదు. అదే సమయంలో ప్రభుత్వంపై విపక్ష పార్టీలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నా మంత్రులు ఎవరూ పెద్దగా స్పందించడం లేదు. చాలా పరిమిత మంది మాత్రమే విపక్షాలకు కౌంటర్లు ఇస్తూ వస్తున్నారు. మిగతా అందరూ ఎందుకు మాట్లాడటం లేదంటే మాకు ఎందుకు అన్న పద్దతిలో ఉంటున్నారు. ఫలానా అంశంపై స్పందించాలని విపక్ష పార్టీలకు కౌంటర్లు ఇవ్వాలని గట్టిగా చెప్పలేకపోతున్నారు సీఎం రేవంత్.

**మంత్రులకూ హైకమాండ్ వద్ద పలుకుబడి**

తెలంగాణ కేబినెట్ లో ఈ పరిస్థితి రావడానికి హైకమాండ్ కుడా ఓ కారణం అన్న అభిప్రాయం వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి హైకమాండ్ పూర్తి అధికారం ఇవ్వలేదు. తనపై పూర్తి స్థాయిలో తిరుగుబాటు చేసిన మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలని ఆయన చేసిన విజ్ఞప్తిని హైకమాండ్ పట్టించుకోలేదని పైగా రాజీ చేసిందని అంటున్నారు. ఎవరూ తన మాట వినకపోతూండటంతో సీఎం కూడా తన పని తాను చేసుకుని పోతున్నారని చెబుతున్నారు. కీలక అధికారుల బదిలీల విషయంలోనూ హైకమాండ్ నుంచే ఒత్తిళ్లు వస్తున్నాయి. ఇటీవల జరిగిన పోలీసు అధికారుల బదిలీల్లోనూ ఇదే జరిగిందని అంటున్నారు. సీఎం రేవంత్ మంత్రి వర్గంపై సీఎం పట్టు సాధించలేకపోవడానికి హైకమాండ్ అధిక జోక్యమే కారణమని గుసుగుసలు వినిపిస్తున్నాయి. కారణం ఏదైనా, తెలంగాణ మంత్రివర్గం మాత్రం సీఎం గ్రిప్ లో లేదని అర్థమైపోతుంది.

# కర్నూల్ బస్సు ప్రమాదం కన్నీటిగాథలు

కర్నూల్ కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు ఏ క్షణం ఎలా ఉంటుందో చెప్పలేము అన్న పాత మాట ఎంత నిజమో అని నిరూపిస్తూ విధి ఆడిన వింత నాటకానికి నిదర్శనంగా నిలిచింది కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం. దీపావళి పండుగ సందడి ముగిసిన మరికొన్ని గంటల్లోనే తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనుకున్న పందొమ్మిది మందికి పైగా ప్రయాణికుల జీవితాలు అగ్ని ప్రమాదానికి బలైపోయాయి.

**గమనాలు వేరైనా.. గమ్యస్థానం ఒక్కటే..**

దురదృష్టకర రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఆ బస్సులో ఉన్న ప్రతి ఒక్కరిదీ ఒక కథ. కొందరు పండుగ సెలవులు ముగించుకుని ఉద్యోగాలకు తిరిగి వెళ్తున్నవారు మరికొందరు తమ భవిష్యత్తు కోసం ఇంటర్వ్యూలకు వెళ్తున్న యువత వీరందరి ప్రయాణ లక్ష్యాలు వేరు కావొచ్చు, కానీ వారి తుది గమ్యం మాత్రం ఆ మృత్యువు ఒడిలోనే దాగి ఉందని ఎవ్వరూ ఊహించలేదు.

**కన్నీరు పెట్టిస్తున్న తల్లీకూతుళ్ల కథ..**

మెదక్ జిల్లా శివ్వాయిపల్లికి చెందిన మంగ సంధ్యారాణి (43), ఆమె కుమార్తె మంగ చందన (23)ల కథ కన్నీళ్లు తెప్పిస్తోంది. సంధ్యారాణి భర్త మంగ ఆనందకుమార్ గౌడ్ మస్కట్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండేవారు. కుమార్తె చందన బెంగళూరులో కుమారుడు వల్లభ అలహాబాద్‌లోని ఐఐటీలో చదువుతున్నారు. బంధువుల పెళ్లి, దీపావళి వేడుకల కోసం ఈ కుటుంబమంతా ఒక్కటయ్యారు. పండుగ ముగిశాక ఆనంద్‌కుమార్ మస్కట్‌కు వెళ్లిపోయారు. జ్వరం కారణంగా సంధ్యారాణి ప్రయాణం వాయిదా పడింది. తల్లిని చూసుకోవడానికి చందన కూడా హైదరాబాద్‌లోనే ఉండిపోయింది. సంధ్యారాణికి జ్వరం తగ్గగానే కుమార్తెను బెంగళూరులో దించి, అక్కడి నుంచి తను మస్కట్‌కు వెళ్లాలని ప్రణాళిక వేసుకున్నారు.

కానీ ఆ వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు వారి ప్రయాణాన్ని శాశ్వతంగా నిలిపివేసింది. నిండు జీవితాలు, నిద్రలోనే సజీవ దహనం అయ్యాయి. ఒకే కుటుంబంలో, ఒకే ఘటనలో తల్లీకూతుళ్లు కనుమరుగవడం ఆ కుటుంబాన్ని తీరని విషాదంలోకి నెట్టింది.

**మురిసిపోయిన సాఫ్ట్‌వేర్ అమ్మాయిలు..**

యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అనూష రెడ్డి, బాపట్ల జిల్లాకు చెందిన ధాత్రి అనే ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దీపావళికి ఇంటికి వచ్చి, సంతోషంగా గడిపి, తిరిగి పని ప్రదేశాలకు వెళ్తూ ఇలా కలకాలం సెలవు తీసుకుంటారని వారి తల్లిదండ్రులు కలలో కూడా ఊహించలేదు.

**ఉజ్వల భవిత కోసం పరుగు..**

బీటెక్ విద్యార్థి జయసూర్య (23) కథ మరో కోణాన్ని చూపింది. ఉద్యోగం కోసం గంపెడాశలతో బెంగళూరులో ఇంటర్వ్యూకు వెళ్తున్న జయసూర్య తాను బుక్ చేసుకున్న బస్సు మిస్సవ్వడంతో ఛేజింగ్ చేసి మరీ మూసాపేట్‌లో బస్సు ఎక్కాడు.

ఎట్టకేలకు బస్సు అయితే ఎక్కాడు కానీ ప్రమాదం అతని వెంటనే ఉందని గమనించలేకపోయాడు. అయితే ఆ ప్రమాదం నుంచి అతడు ఎమెర్జెన్సీ ఎగ్జిట్ నుంచి బయటపడి తన ప్రాణం పోకుండా కాపాడుకున్నాడు.

**నిబంధనల ఉల్లంఘనపై విమర్శలు..**

ఈ తీవ్ర విషాదం వెనుక, ట్రావెల్ బస్సుల నిర్వహణలో ఉన్న లోపాలు చర్చకు వచ్చాయి. ప్రమాదానికి గురైన బస్సుపై తెలంగాణలో రూ. 23 వేల వరకు ఓవర్‌స్పీడ్ చలాన్లు ఉన్నట్లు వెల్లడైంది

. నిబంధనలు పాటించకుండా మితిమీరిన వేగంతో ప్రయాణించడం, ఒడిశా పర్మిట్‌తో మూడు రాష్ట్రాల్లో బస్సును నడపడం వంటి షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం కారణంగానే ఈ నిండు జీవితాలు బలయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనలో తప్పు ఎవరిదైనా కావచ్చు, కానీ తిరిగి రానివి ఆ అమాయక ప్రాణాలు. విధి రాసిన రాతను ఎవరూ మార్చలేము. నిండు జీవితాలు ఆ మృత్యు జ్వాలల్లో కలిసిపోవడం ప్రతి మనిషి గుండెను కదిలించే కన్నీటి గాథ.

# జూబ్లిహిల్స్ బరిలో 58 మంది అభ్యర్థులు

**211 నామినేషన్లలో చివరికి బరిలో నిలిచింది 58 మమంది మాత్రమే**

మొత్తం 211 మంది అభ్యర్థులు మొత్తంగా 321 నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన గురువారం తెల్లవారుజామున 3 గంటల దాకా కొనసాగింది. మొత్తం 321 నామినేషన్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి 186 నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 135 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు తేల్చారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 130 మందికి చెందిన నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించగా, 81 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం తెలిపారు. వారిలో 23 మంది ఉపసంహరించుకున్నారు.

**కాంగ్రెస్ ఓడించేందుకు అంటూ నిరుద్యోగులు, ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు పోటీ**

2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018లో 18 మంది పోటీ పడ్డారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 19 మంది పోటీ పడ్డారు. ఈ 19 మందిలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన మాగంటి గోపీనాథ్ గెలుపొంది వరుసగా మూడోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

ఆయన మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమయింది. ఫార్మాసిటీ, ట్రిపుల్ఆర్ బాధితులు, నిరుద్యోగులతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిరసన రూపంలో నామినేషన్లు దాఖలు చేసి పోటీలో ఉన్నారు. వారు తాము కాంగ్రెస్ ను ఓడించడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని ప్రకటించారు

**మూడు ప్రధాన పార్టీల రసరత్తువ పోరు – జోరు ప్రచారం**

బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, పలువురు కీలక నేతలకు అప్పగించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనుంది టీబీజేపీ. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డితో పాటు బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీజేపీ ప్రచారానికి ఉత్తరప్రదేశ్ , గోవా రాష్ట్రాల సీఎంలు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ తరపున సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోలను నిర్వహించే అవకాశం ఉంది.

# ప్రభుత్వానికి కాసుల వర్షం

**-మద్యం దుకాణాల దరఖాస్తుల ద్వారా భారీగా ఆదాయం**

**-2,620 దుకాణాల కోసం.. రూ.2,863 కోట్లు**

**-గతేడాదితో పోలిస్తే ఈసారి 218 కోట్లు అదనం**

హైదరాబాద్ రాష్ట్రంలో మద్యం దుకాణాల దరఖాస్తు ప్రక్రియ నిన్నటితో ముగిసింది. అయితే గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి మద్యం దుకాణాలకు దరఖాస్తులు తక్కువగానే వచ్చాయి. అయినా సరే ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని దాదాపు చేరుకుంది. ఆదాయపరంగా చూసుకుంటే గత సంవత్సరం కన్నా ఈ సారి మద్యం దుకాణాల దరఖాస్తుల మీద ప్రభుత్వానికి రూ.218 కోట్లు అదనంగా వచ్చాయి. మద్యం దుకాణాల దరఖాస్తు గడువు గురువారం అనగా అక్టోబర్ 23నాటికి ముగిసింది. ఈ సంవత్సరం మద్యం దుకాణాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 95,436 దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.2,863 కోట్ల ఆదాయం వచ్చింది. గతంతో పోల్చితే ఇది రూ.218 కోట్లు అధికం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ గత నెల అనగా సెప్టెంబరు 25న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ మరసటి రోజు నుంచి అనగా సెప్టెంబర్ 26 నుంచి మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలు పెట్టింది. పోయిన మద్యం షాపుల దరఖాస్తులకు సంబంధించి.. దాదాపు 1.32 లక్షల అప్లికేషన్ల విక్రయం ద్వారా ఎక్సైజ్ శాఖకు దాదాపు రూ.2,645 కోట్ల ఆదాయం వచ్చింది. అయితే ఈసారి మాత్రం దరఖాస్తుల సంఖ్య భారీగా తగ్గింది.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం షాపులకు ఈసారి కేవలం 95,436 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అయితే ఈసారి అప్లికేషన్ల సంఖ్య తగ్గినా దరఖాస్తు రుసుమును పెంచడంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం చేరింది. గతంలో దరఖాస్తు రుసుము రూ.2 లక్షలు ఉండగా ఈసారి ఆ మొత్తాన్ని రూ.3 లక్షలకు పెంచారు. అలానే మద్యం దుకాణాల అప్లికేషన్ల విక్రమం ద్వారా రూ.3 వేల కోట్ల ఆదాయం ఆర్జించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు చేరుకుంది. ఈసారి ఎక్సైజ్ శాఖ అధికారులు ఎక్కువ సంఖ్యలో జనాలు మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేలా విస్తృతంగా ప్రచారం కూడా చేశారు. ఈ నెల 18 అర్ధరాత్రి వరకు 89,344 మంది దరఖాస్తు చేశారు. అయితే అదే రోజు తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్‌కు పిలుపునివ్వడంతో ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోలేకపోయారు.

దీంతో పలువురు వ్యాపారుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం నెల 23 వరకు గడువు పొడిగించింది. దీంతో 95 వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. ఇక ఈనెల అనగా అక్టోబర్ 27న డ్రా తీసి వ్యాపారులను ఎంపిక చేయనున్నారు. డిసెంబర్ ఒకటి నుంచి కొత్త దుకాణాలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఈసారి ఒక్కో అప్లికేషన్‌కు రూ.3 లక్షల ఫీజు తీసుకున్నారు. ఇది నాన్ రిఫండబుల్. అలానే ర2023లో వచ్చిన అప్లికేషన్ల సంఖ్య 1.31 లక్షలు కాగా ఈ సారి దాదాపు 36 వేల అప్లికేషన్లు తగ్గాయి. ఫీజు రూ.3 లక్షలు చేయడంతో ఈ సారి అప్లికేషన్లు తగ్గినా ఆదాయం క్రితం సారి వచ్చినందే వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఒక్కో మద్యం దుకాణానికి సగటున 36 దరఖాస్తులు వచ్చాయి. మద్యం దుకాణాల దరఖాస్తుల్లో శంషాబాద్ ఎక్సైజ్ డివిజన్ నుంచి అత్యధికంగా అప్లికేషన్లు వచ్చాయి. 8,502 అప్లికేషన్లతో శంషాబాద్ డివిజన్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఇక కుమ్రం భీం నుంచి అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ నుంచి కేవలం కేవలం 667 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## బీహార్‌లో ఎన్డీఏ గెలిస్తే మళ్లీ నితీషే సీఎం

(17% ఓటు బ్యాంక్), యాదవులు, ముస్లింలు మీద పోటీ ఉద్ధృతమవుతోంది. మోదీ ప్రకటన ఎన్‌డీఏలో నీతిష్ కుమార్‌కు బలం చేకూర్చడంతో పాటు, బీజేపీ అంతర్గత విభేదాలను అణచివేయడానికి ఉద్దేశించినదిగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు

వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రమాదానికి గురైన బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## హైదరాబాద్ కు మహార్దశ

హైదరాబాద్ తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో పట్టణ జనాభా రోజురోజుకూ పెరిగిపోతుంది. భాగ్యనగరంలో వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ట్రాఫిక్ లోనే గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయి. రోడ్లన్నీ రద్దీగా మారిపోతున్నాయి. దీంతో రోడ్డు పక్కన నడిచే పాద చారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక రద్దీ ప్రాంతాల్లో అయితే అడుగు తీసి అడుగు వేయడం నరకంగా మారుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ లోని రద్దీ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో పాద చారులు, మహిళలు, చిన్నారులు సులువుగా నడుచుకుంటూ వెళ్లేందుకు స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.గ్రేటర్ హైదరాబాద్ లోని 6 రద్దీ ప్రాంతాల్లో 6 స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానం ద్వారా ట్రాఫిక్ ను తగ్గించడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను కూడా నివారించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో నగరంలోని అఫ్జల్ గంజ్, మదీనా, లక్డీ-కా-పూల్, బీహెచ్ఈఎల్, జేఎన్టీయూ, మియాపూర్ టీ- జంక్షన్ లో స్కై వాక్స్ ను నిర్మించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించాలని హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) కు ఆదేశాలు జారీ చేసింది.హైదరాబాద్ లోని ఈ ఆరు ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉంటున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పాద చారులు రద్దీ రోడ్లపై నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తేల్చారు. ఇదే ప్రాంతాల్లో ట్రాఫిక్, రద్దీ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. అందువల్ల ఈ ప్రాంతాల్లో స్కై వాక్స్ నిర్మిస్తే పాద చారులు సులభంగా రోడ్డు దాటడం ఉంటుందని రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉప్పల్ స్కై వాక్ కు విశేష స్పందన వచ్చింది. ఈ స్కై వాక్ ను నగర ప్రజలు అద్భుతంగా వినియోగించుకుంటున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఇక మెహదీపట్నం వద్ద కూడా ఓ స్కై వాక్ ను నిర్మిస్తున్నారు. అలాగే సికింద్రాబాద్ లోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, మెట్రో స్టేషన్ కు కలుపుతూ మరొక స్కై వాక్ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. మరోవైపు లీ అసోసియేట్స్ ఇటీవల నిర్వహించిన సర్వేలో హైదరాబాద్ లోని 23 రద్దీ ప్రాంతాల్లో స్కై వాక్స్ అవసరం అని నివేదించింది. ఈ క్రమంలో తొలుత ఈ ఆరు ప్రాంతాల్లో స్కై వాక్స్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## ఏపీలోనూ హైడ్రా తరహా కార్యాచరణ.?

అమరావతి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ సమావేశమయ్యారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌లో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణకు హైడ్రా కృషి చేస్తోన్న విషయం తెలిసిందే. హైడ్రా హైదరాబాద్ నగరంలో కోట్లాది రూపాయల విలువ చేసే భూములను పరిరక్షించింది. ఈ నేపథ్యంలో వీరి మధ్య రెండు గంటల పాటు సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా పనితీరు తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, ఈ భేటీ మర్యాదపూర్వకంగా జరిగిందని పవన్ కల్యాణ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. గతంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టినప్పుడు ఏపీలోనూ అలాంటి వ్యవస్థ ఉండాలని పవన్ ఆకాంక్షించారు. ఈ క్రమంలో వీరి మీటింగ్ జరగడం ఆసక్తికరంగా మారింది.

## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన

## తీవ్రంగా స్పందించిన జైశంకర్

న్యూఢిల్లీ మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గట్టిగా స్పందించారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐరాస 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితిలో మార్పులు జరిగేలా సంస్కరణలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితికి భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని, అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. జాత్యాహంకారం, వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను స్విట్జర్లాండ్ ఎదుర్కొంటున్న సంగతిని ఆయన ప్రస్తావించారు.

## కర్నూల్ బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

సహా మొత్తం 20 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది.

**మృతులను గుర్తిస్తున్న అధికారులు**

మంటల్లో కాలిపోయిన బస్సు నుంచి ఇప్పటివరకు 19 మృతదేహాలను వెలికితీయగా ఫోరెన్సిక్ బృందాలు శవ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఇంకా ఎంతమంది ఉన్నారు అనే వివరాలు నిర్ధారించవలసి ఉంది. కర్నూలు బస్సు ప్రమాదంలో మెదక్ జిల్లాకు చెందిన తల్లి కుమార్తె మృతి చెందినట్లు చెబుతున్నారు. మృతులను మెదక్ జిల్లా శివ్వాయి పల్లికి చెందిన తల్లి కూతుర్లు సంధ్యారాణి, చందన గా గుర్తించారు.

తెలంగాణా నుండి మృతుల వివరాల కోసం ఆరా

తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కొండూరు కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్న అనూష రెడ్డి కూడా మృతి చెందినట్టు నిర్ధారించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన బస్సులో సూరారం, జేఎన్టీయూ, పటాన్ చెరువు ప్రాంతాల నుంచి పలువురు ఉన్నారు. జెఎన్టియు వద్ద ఎక్కిన ముగ్గురిలో ఒకరు సురక్షితంగా బయటపడగా మరో ఇద్దరి ఆచూకీ తెలియడం లేదు.

తెలంగాణా నుండి ఎందరు

**మృతి చెందారో ఇంకా తేలని లెక్క**

సూరారం వద్ద ఎక్కిన గుణ సాయి అనే వ్యక్తి కిటికీ ద్వారా దూకి ప్రాణాలతో బయటపడ్డాడు. ఇక మరో ప్రయాణికుడు ఫోన్స్ స్విచ్ ఆఫ్ లో ఉండడంతో అతను కూడా మరణించి ఉంటాడని భావిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువుకు చెందిన పిలోమీ నాన్ బేబీ, కుమారుడు కిషోర్ కుమార్ ఆచూకీ కూడా తెలియడం లేదు. దీంతో వీరు కూడా మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. అయితే మొత్తం ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంత మంది మృతి చెందారు అనేది పూర్తి వివరాలు తెలియలేదు. ప్రస్తుతం సంఘటన స్థలంలోనే డిఎన్ఎ పరీక్షలు, పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.

## ఐజెయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ కొంతం ప్రశాంత్ కు ఘన సన్మానం





తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 24పెబ్బేర్ మండల తోగుటవీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ కొంతం ప్రశాంత్ కు శాలువా పూలమాల తో ఘన సత్కారం చేశారు. ప్రశాంత్ మాట్లాడుతూ తొగుట వీర క్షత్రియులు అన్ని రంగాలలో ఎదగాలని అలాగే రాజకీయంగా, విద్యాపరంగా, అన్ని స్థాయిలలో ఎదగాలని తోగుటవీర క్షత్రియ సంఘానికి గుర్తింపు వచ్చేలా అందరూ కృషిచేయాలనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు పురు రమణ, పెనుగొండ శ్రీనివాసులు,పురు శ్రీనివాసులు,సితార వెంకటేశ్వర్లు,బాలరాజు,పవన్,రంగం నరసింహ,రాజు,పెద్ది రమేష్,వెంకటేశ్వర్లు,టియుడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బలపల రమేష్, పూజారి గోపి,తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగింది.

## పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి





తొలిసమయం కొత్తగూడెం, అక్టోబర్ 24 : రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పేదల సొంతింటి కల సాకారం చేసిన జనహృదయ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి స్థానిక నాయకులు కార్యకర్తలు జరుపుకోవాలని తెలిపారు. దీనికి సంబందించిన ప్రణాళిక రూపకల్పన వివరాలను సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, పోస్ట్ ఆఫీస్ వాసు, కేకే శ్రీను, గొల్ల శ్రీను, కున్సోత్ కిషన్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు రామ్మూర్తి, మహిళ నేతలు రుక్మిణి, హైమావతి, రమాదేవి, పుష్ప, వాణి, సంధ్య, అరుణ, భవాని తదితరులు పాల్గొన్నారు.


### పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 24 పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామానికి చెందిన ఉమేష్ గౌడ్ , మాధురి లా కూతురు తేజశ్రీ పుష్పాలంకరణ కార్యక్రమాన్ని శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించారు

ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు హాజరై చిన్నారి తేజస్విని ఆశీర్వదించారుపిల్లల జీవితాల్లో గుర్తుండిపోయే ఇలాంటి కార్యక్రమాలను చేయడం ద్వారా జీవితంలో వారికి తీపి గుర్తులుగా మిగిలిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇట్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 24పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన నరసింహనాయుడు కూతురు కళ్యాణి నిశ్చితార్థ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు హాజరై నూతన జంటను ఆశీర్వదించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆడ పిల్లల జీవితాల్లో గుర్తుండిపోయే ఇలాంటి కార్యక్రమాలను చేయడం ద్వారా జీవితంలో వారికి మరుపురాని జ్ఞాపకాలుగామిగిలిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు

కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మద్యం ఆదాయంతో ప్రభుత్వాన్ని నడపటం సిగ్గుచేటు

**తెలంగాణలో సంపూర్ణ మద్యపాన నిషేదం అమలు చేయాలి.**

**ఆదాయం కోసం తెలంగాణ ని తాగుబోతుల రాష్టం గా మారుస్తున్నారు**

**మద్యం టెండర్లను వెంటనే రద్దు చేయాలి**

**ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్)రాష్ట్ర కమిటి సభ్యుడు మోతిలాల్ డిమాండ్**



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 24.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం మీద వచ్చే ఆదాయం తో ప్రభుత్వాన్ని నడపడం సిగ్గుచేటని ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్)రాష్ట్ర కమిటి సభ్యుడు వాంకుడోత్ మోతిలాల్ అన్నారు. ఈ రోజు పి వై ఎల్ ఇల్లందు మండల కమిటీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో పి వై ఎల్ రాష్ట్ర నాయకుడు మోతిలాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఖజానా నింపుకోవడం కోసం అబ్కారి శాఖని టార్గెట్ పెట్టుకొని టెండర్లు నిర్వహించారని, 2800 కోట్ల రూపాయలు కేవలం మద్యం ద్వారా ఆదాయం సంపాదించడమే లక్ష్యంగా పెట్టారని దీని ద్వారా అర్థం అవుతుందని, తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్టాన్ని తాగుబోతులు గా మార్చివేసిందని,గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని, తాగడానికి గుక్కెడు నీళ్లు లేని మారుమూల గ్రామాలు సైతం బెల్ట్ షాపులు ఉన్నాయని, గ్రామాలలో యువత,రైతులు,మద్యానికి బానిసగా మారి సమాజం అభివృద్ధిలో భాగస్వామ్యం కాలేకపోతున్నాడని, ఎంతో భవిష్యత్తు ఉన్న యువత అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని,మద్యం మత్తులో నేరాలకి పాల్పడుతున్నారని,గ్రామాలలో చిన్న వయసులోనే వితంతువులుగా మారారని ఆవేదన చెందారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం టెండర్లు రద్దు చేసి, సంపూర్ణ మద్యపాన నిషేదం అమలు చేయాలనీ, లేకుంటే ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) ఆధ్వర్యంలో మద్యం షాపుల ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని, బెల్ట్ షాపుల పైన దాడులు చేస్తామని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేయాలనీ, మద్యం టెండర్లని రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్)మండల నాయకులు మాలు, జోగా రమేష్, విజయ్,ఎట్టి రమణయ్య, మాధవ్, లక్ష్మన్, రమేష్, ఉపేందర్, క్రిష్ణ, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుతో జీవితాలు చిత్తు.











**జీవితాలను నాశనం చేసుకోవద్దు.**

**ఇల్లందు డిఎస్పీ ఎన్ చంద్రబాను.**

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 24.ఇల్లందు లో అయిత ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లకు, హమాలీలకు ఈరోజు చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాలతో ఈ అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి చంద్రబాను పాల్గొని అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ఈ నెల 15వ తారీకు నుండి వచ్చే నెల 15వ తారీకు వరకు ప్రతిరోజు చేపట్టే చైతన్య%శీ% ప్రోగ్రాంలో భాగంగా జనాలకు డ్రగ్స్ గురించి అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ అన్నారు.డ్రగ్స్ అమ్మకం,రవాణా,కలిగి ఉండడం,సేవించడం,కొనడం చట్టరీత్యా నేరమని,ఆ విధంగా ఎవరైనా పట్టుబడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్సై సూర్యం తో పాటు సిబ్బంది, ఆటో డ్రైవర్లు హమాలీలు పాల్గొన్నారు.

## మేఘన్న అభయ హస్తం ద్వారా నాసనల్లి లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 24వనపర్తి మున్సిపాలిటీ 4వ వార్డు శివాజీ నగర్ లో అనారోగ్యంతో మరణించిన నాశనల్లి లక్ష్మయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డి.


స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి పద్మ పరశురాం మాజీ కౌన్సిలర్,

వనపర్తి %మీూ% గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారి సహకారంతో నాలుగో వార్డ్ స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురాం ఓబీసీ మన్యం కొండ కాంగ్రెస్ ద్వారా నాశనాల్లీ లక్ష్మయ్య కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండెం వారి వివాహ వేడుకల పాల్గొన్న మాజీ మంత్రి







తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 24పలశుభకార్యాలు, వివాహాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు.నియోజకవర్గంలో గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన. వనపర్తి నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు.

జిల్లా కేంద్రములో మాజీ కౌన్సిలర్ పెండెం.నాగన్న యాదవ్ కుమారుడు సుధీర్ కుమార్ యాదవ్ వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బి.ఆర్.ఎస్ నాయకులు తోట.బాలరాజు కుమార్తె వివాహం పానగల్ మండలానికి చెందిన సుధాకర్ జయలక్ష్మిల కుమారుడు రంజిత్ వివాహం,అంకూర్ విష్ణువర్ధన్ రెడ్డి కూతురు వివాహం,వస్యతాండకు చెందిన మెగావత్ అనిత వివాహం,కొత్తకోట పట్టణములో జరిగిన పలు వివాహాలకు మరియు పెబ్బేరు మండలం బన్యాధిపురం గుంటి.రాములు సాగర్ కుమారుడు జయశంకర్ వివాహంఅనురాధతో జరిగాయి వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా 19వ వార్డుకు చెందిన సుగూర్.లక్ష్మన్న నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

గౌరవ నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,మురళీ సాగర్,వనం.రాములు, అజ్జకొల్లు.కృష్ణయ్య,కొత్తకోట.సత్యం,అల్వాల్ వెంకటరెడ్డి,పురుషోత్తం రెడ్డి,మాజీ కౌన్సిలర్ రమేష్ నాయక్,రాజు నాయక్,మతీన్ తదితరులు ఉన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
శనివారం 25 అక్టోబర్2025

## నూతన గృహంలో ఈశ్వరి మెడికల్ షాప్ ప్రారంభించిన జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ ఎన్ శ్యామ్.

## మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు యూనిట్ అధ్యక్షులు లక్ష్మణరావు.



తొలిసమయం, ఇల్లందుఅక్టోబర్, 24.ఇల్లందు పట్టణంలో సీనియర్ కెమిస్ట్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు , ఈశ్వరి మెడికల్ అధినేత సంకా సత్య నాగేంద్ర శ్యామ్ , శుక్రవారం తమ మెడికల్ షాపును నూతనంగా కొన్న భవనంలోకి మార్చారు.. ఉదయం గృహప్రవేశం, పూజలు అనంతరం శ్యామ్ వ్యాపారాన్ని ప్రారంభించారు.. ఇల్లందులో గత 30 సంవత్సరాలుగా శ్యామ్ ఈశ్వరి మెడికల్స్ ప్రారంభించి అనేకమందికి సుపరిచితులుగా ఉన్నారు. పట్టణంలో ప్రముఖ వైద్యులు, ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు శ్యామ్ కు శుభాకాంక్షలు తెలిపారు..మెడికల్ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖ వ్యాపారులు, ఆర్యవైశ్య మహాసభ మండల ,పట్టణ అధ్యక్షులు పొద్దుటూరు నాగేశ్వరరావు, అరవపల్లి రాధాకృష్ణ, యువజన అధ్యక్షులు అను బాబు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ తో పాటు, మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, ప్రముఖ డాక్టర్లు జి. రవి, ఎస్ శ్రీనివాసరావు, జి హర్షవర్ధన్, మానస రక్త పరీక్షల కేంద్రం అధినేత వి. నాగేశ్వరరావు, వాసవి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ సూపర్వైజర్ మసుకుల రాకేష్, పట్టణ ప్రముఖ వ్యాపారులు ఈశ్వరి మెడికల్ షాప్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని శ్యామ్ కు శుభాకాంక్షలు తెలిపారు.. ఉదయం గృహప్రవేశంలో సంకాసత్య నాగేంద్ర శ్యామ్, రాజ్యం దంపతులు, వారి అల్లుడు ,కుమార్తె చైతన్య, కిరణ్ మై , మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ స్వాతి దంపతులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు.

## మావోయిస్టు బంద్ సందర్బంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీ.






తొలి సమయం, గుండాలఅక్టోబర్, 24.గుండాల మండలంలోని రోళ్లగడ్డ సమీపంలో సీఐ రవీందర్, ఎస్సై సైదా రవూఫ్ లు సిబ్బందితో కలిసి శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. మావోయిస్టు బంద్ నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగం గా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని తెలిపారు.గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని తెలిపినారు.మావోయిస్టు లకు ఎవరైనా సహకరించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర గో సేవ వి భాగం ఆధ్వర్యంలో గోవిజ్ఞాన రాష్ట్రస్థాయి పరీక్షలు.



తొలి సమయం, ఇల్లందు అక్టోబర్, 24.తెలంగాణ రాష్ట్ర గో సేవా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించనున్న గోవిజ్ఞాన రాష్ట్రస్థాయి పరీక్షలకు ఇల్లందు మండలం నుండి 11 మంది విద్యార్థులు. మాస్టర్ మైండ్ స్కూల్ సాత్విక్, రుత్విక్, ఆశ, రెహమాన్, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీ స్కూల్ నుండి వెన్నెల, చైతన్య, దివ్య, జస్మిత, లాస్యశ్రీ, సంధ్య, కీర్తన లు ఎంపికైనారని వారికి నేడు హాల్ టికెట్లు ప్రవేశపత్రాలను గోవిజ్ఞాన పరీక్షల సమన్వయకర్త గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అందజేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, శిరీషా పాల్గొన్నారు

### గంజాయి కలిగిన యువకులు పట్టివేత




తొలి సమయం, టేకులపల్లిఅక్టోబర్, 24. టేకులపల్లి పోలీస్ స్టేషన్లో డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ, ఈరోజు మధ్యాహ్నం టేకులపల్లి ఎస్సై సిబ్బందితో కలిసి టేకులపల్లి ఎరియా లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, సమ్మక్క సారక్క గద్దెల వద్ద ఐదుగురు వ్యక్తులు పోలీసు వాహనం చూసి పారిపోతుండగా, పట్టుకొని వాళ్ళను విచారించగా వాళ్ళు తడబడుతూ వారి వద్ద గంజాయి ఉన్నదని ఒప్పుకున్నారు. దాంతో ఎస్సై ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా జరిపి. ఆ ఐదుగురు వ్యక్తుల నుండి 26.550/-రూ విలువ గల 0.531 గ్రాముల గంజాయి,నాలుగు సెల్ ఫోన్లు, ఒక మోటర్ సైకిలు ఏపీ 20 క్యూ 3152, 1500/ రూపాయలు స్వాధీనం పరుచుకోనైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై,సిబ్బంది ఉన్నారు.


# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుట కొరకు ఇందిరా పార్క్ మహాధర్నా

తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 249 వ షెడ్యూల్లో పెట్టి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుట కొరకు ఇందిరాపార్క్ దగ్గర తలపెట్టిన మహా ధర్నాకు మద్దతు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ వనపర్తి జిల్లా ఈరోజు ఇందిరాపార్క్ దగ్గర 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిరంజీవివులు ఆధ్వర్యంలో తలపెట్టిన మహా ధర్నాకు ముఖ్య అతిథులు గా విషాదరన్ మహారాజ్, జస్ట్ ఈశ్వరయ్య పాల్గొన్నారు. విశిష్ట అతిధి గా బీసీ నేత మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు గారు, అన్ని పక్షాల నాయకులు, రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ కూడా సంఘీభావం తెలిపి ప్రసంగిస్తూ బీసీ ల కోసం ఎవరూ పోరాడినా వారికి మద్దతు తెలియజేస్తామని 42 శాతం నుండి 50 శాతం వరకు సాధించడమే మా లక్ష్యం అని అది సాధించే వరకు మా పోరాటం ఆగదని,




తెలంగాణ పోరాటం గుర్తుకు వచ్చేలా పోరాటం ఉంటుందని తెలిపారు.

# ఫలించిన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆశయం.



TG-C-469-T

అతి రహస్యం
(సి. నెం. 28057/భూ పరిపాలన.I(1)/2025)

రెవెన్యూ భూపరిపాలన–I) శాఖ

మంత్రిమండలికి వివరణ

విషయం: భూములు – గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు – భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వ భూములను కేటాయించడం – జీ.ఓ.ఎంస్.సంఖ్య 167, రెవెన్యూ (అసైన్‌మెంట్–I) శాఖ, తేదీ: 16-08-2018 ప్రకారం – మంత్రిమండలి ఆమోదం కోరడమైంది – సంబంధించి.

<<>> <<>> <<>>

జీ.ఓ.ఎంస్.సంఖ్య 167, రెవెన్యూ(అసైన్‌మెంట్–I) శాఖ, తేదీ 16-08-2018 ప్రకారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అయిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వ భూములను కేటాయించడానికి సంబంధించిన ప్రతిపాదన ఈ వివరణలోనిది. భూముల కేటాయింపు వివరాలు క్రింద విధంగా ఇవ్వబడ్డాయి:

| క్రమ సంఖ్య | రాజకీయ పార్టీ పేరు | జిల్లా / మండలం | గ్రామం పేరు | సర్వే నంబర్ & విస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) |
|---|---|---|---|---|
| 1 | భారత జాతీయ కాంగ్రెస్ | వికారాబాద్ జిల్లా & మండలం | ఆలంపల్లి | 310 (1-00) |
| 2 | భారత జాతీయ కాంగ్రెస్ | వనపర్తి జిల్లా & మండలం | రాజపేట | 73/2 (1-00) |
| 3 | భారత జాతీయ కాంగ్రెస్ | ఖమ్మం జిల్లా & మండలం | బుర్హాన్పురం | 93 (1-00) (ఇరిగేషన్ & సి ఏ డి శాఖ భూమి) |
| 4 | భారత జాతీయ కాంగ్రెస్ | హైదరాబాద్ జిల్లా, ఖైరతాబాద్ మండలం | ఖైరతాబాద్ | 239/P – TS No.7, బ్లాక్–D, వార్డు నం.86 (4248 చదరపు గజాలు) (రోడ్లు & భవనాల శాఖ భూమి) |

1



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 24డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పట్టుదలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం. రేవంత్ రెడ్డి కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన చిన్నారెడ్డి. వనపర్తి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ నూతన పార్టీ భవనం కొరకు గత కొంతకాలంగా పరితపిస్తూ అదే ధ్యాసగా రాష్ట్ర కార్యవర్గాన్ని ఒప్పించి క్యాబినెట్ ద్వారా ఆమోదం తెలిపే విధంగా విశ్వ ప్రయత్నాలు చేయగా నేడు రాష్ట్ర క్యాబినెట్ వర్గం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పట్టుదలను కొనియాడుతూ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా రాజపేట శివారులో ఏ టి సి సెంటర్, ఐటిఐ కాలేజ్ కి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 73/2 లో ఒక ఎకరం స్థలం కేటాయిస్తున్నట్టు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే సర్వే పనులు పూర్తి చేసి కొత్త భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవడానికి జిల్లా నాయకులకు, కార్యకర్తలకు విశాలమైన భవనం ఏర్పాటుకు ప్రత్యేక వసతులతో కూడిన నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని వారన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ద్వారా ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి చిన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సందీప్ కుటుంబానికి ఆమెరిక నుండి సహాయం





**మానవత్వం చాటుకున్న హరికృష్ణ**

**బాధిత కుటుంబానికి సెక్షన్ అధికారి రాజేష్ ద్వారా సహాయం అందజేత**

**ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ కృషి, హరికృష్ణ మానవతా స్పందన పట్ల గ్రామస్థుల కృతజ్ఞతలు**

తొలిసమయం,కొత్తగూడ :సహాయం చేయాలనే మనసుంటే దూరం అడ్డంకి కాదని నిరూపించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని చోటు చేసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏంపల్లి సందీప్ కుటుంబ పరిస్థితి గురించి తెలిసిన కొత్తగూడ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్, అమెరికాలో నివసిస్తున్న తన స్నేహితుడు హరికృష్ణకు విషయం వివరించారు.విషయం తెలిసిన వెంటనే హరికృష్ణ హృదయపూర్వకంగా స్పందించి. బాధిత కుటుంబానికి నావంతు సహాయంగా 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు లను ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఆ సహాయం అందిన సందీప్ కుటుంబం కన్నీటి పర్యంతమై దూరం ఎంత ఉన్నా మనసుంటే సహాయం చేయొచ్చు అని చెప్పిన మాటను కార్యరూపం దాల్చిన హరికృష్ణ మానవత్వానికి ప్రతీకగా నిలిచారని సెక్షన్ అధికారి రాజేష్ ను, సహాయ దాత రామకృష్ణ కు గ్రామ పెద్దలు, స్థానికులు ధన్యవాదములు తెలుపుతూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, ఏంపల్లి నాగేశ్వరావు, జంగాల వినయ్, అజ్మీర్ తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 24 గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి.ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని మత్స్యకారుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటారు అన్నారు ఈ కార్యక్రమంలో మత్స్యకార అధ్యక్షుడు బలేమోని కృష్ణయ్య, ఉపాధ్యక్షుడ ఉందా కోటి లక్ష్మయ్య రంగస్వామి. ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, నందిమల్ల చంద్రమౌళి, సంఘం సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# డీసీసీ పదవి మాదిగలకు కేటాయించాలి

## ఏఐసిసి ని కోరిన మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు

తొలిసమయం, కొత్తగూడెం అక్టోబర్ 24 : భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి మాదిగలకు కేటాయించాలని మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు జాతీయ కాంగ్రెస్ పార్టీని కోరారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించబోయే జిల్లా అధ్యక్షుల పదవులో భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఏఐసిసి కార్యవర్గ కమిటీని కోరారు. ఈ సమావేశంలో పి.వెంకన్న, సి.కళ్యాణ్, బి. మురళి, కే.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ది బెస్ట్ హెరిటేజ్ సిటీ.. బుడాపెస్ట్

స్విట్జర్లాండ్ రాజధాని జ్యూరిక్ నుంచి బుడాపెస్ట్ వరకు రైలు మార్గంలో సాగిన మా ప్రయాణం.. దారిపొడవునా మంచుదుప్పటి కప్పుకొన్న యూరప్ పట్టణాలను, పల్లెలనూ దాటుకుంటూ హంగరీ రాజధానికి చేరుకుంది. ఆ వారసత్వ నగరంలో.. అడుగడుగునా అద్భుతాలే! యూరప్ మొత్తంలో అత్యంత సాంస్కృతిక వైవిధ్యం, గొప్ప చరిత్ర కలిగిన నగరం హంగరీ రాజధాని బుడాపెస్ట్. యూరప్ ఖండం నడిమధ్యన ఉన్న బుడాపెస్ట్ నిజానికి 1873లో మూడు నగరాలు (బుడా, ఓబుడా, పెస్ట్) కలిస్తే ఏర్పడింది. బుడా ఓ కొండమీద ఉంటుంది. డాన్యూబ్ నదికి ఆవల ఉన్న పెస్ట్, ఓబుడా కొంతమేర మైదాన ప్రాంతాలు. గడచిన శతాబ్దకాలంలో రెండు ప్రపంచ యుద్ధాలలో తీవ్రంగా నష్టపోయిన హంగరీ అటు నాజీయిజం నుంచి ఇటు కమ్యూనిజం మీదుగా క్యాపిటలిజం వరకూ అన్ని ఇజాలనూ చవిచూసింది. భిన్నధ్రువాల మధ్య నలిగిపోతూ కష్టనష్టాలకు లోనైంది. మేము బుడా కొండ మీదున్న హిల్టన్ హోటల్‌లో దిగాం. దాని చుట్టూ అనేక పురాతన వారసత్వ కట్టడాలు ఉన్నాయి. తొలిరోజు ఉదయాన్నే లోకల్ టూర్ కోసం క్యాబ్ బుక్ చేసుకున్నాం.





లోకల్ గైడ్‌గా కూడా ఉపయోగపడే డ్రైవర్ కావాలని ముందే చెప్పాం. మేం వెళ్లే సరికి.. నలుపురంగు టొయోటా కారుతో ఆంద్రూ సిద్ధంగా ఉన్నాడు. ముందుగా, పక్కనే ఉన్న కొన్ని ప్రదేశాలు చూశాం.

**ప్రాచీన చర్చి**

మా హోటల్‌కు అనుకుని మత్థేయస్ చర్చి ఉన్నది. కీ.శ 1015లో హంగరీ రాజు సెయింట్ స్టీఫెన్ దీన్ని నిర్మించాడట. అనేక యుద్ధాలు, దాడులలో ధ్వంసమైపోవడంతో, 19వ శతాబ్దం చివరన పునర్నిర్మించారు. పక్కనే ఉన్న మరో చారిత్రక కట్టడం.. ఫిషర్మెన్స్ బాస్టియన్. 1700లలో నిర్మించిన ఒక కోటలోని భాగమే ఈ నిర్మాణం. బుడాపెస్ట్‌కు వెళ్లే ప్రతి టూరిస్ట్ ఈ కట్టడాన్ని తప్పక దర్శించాలి. డాన్యూబ్ నదికి సమాంతరంగా 140 మీటర్ల ప్రాకారం ఉంది. దానికి ఉన్న కిటికీల గుండా నగరం మొత్తం దర్శనమిస్తుంది. అక్కడే చాలాసేపు గడిపి, తదుపరి మజిలీకి బయలుదేరాం.




**వేడినీటి బుగ్గలు**

హంగరీకి సముద్ర తీరం లేకపోవచ్చు. కానీ ఈ దేశానికి విలువైన నీటి సంపద ఉన్నది. దేశమంతా విస్తరించి ఉన్న 1300 వేడి నీటి బుగ్గల్లో (హాట్ స్ప్రింగ్స్) 120 వరకూ ఒక్క బుడాపెస్ట్‌లోనే ఉన్నాయి. ఈ హాట్ స్ప్రింగ్స్‌లో ఔషధ గుణాలున్న ఖనిజాలు కరిగి ఉంటాయి. అందుకే, వందల ఏళ్ల క్రితమే ఇక్కడ అనేక స్నానశాలలు వెలిశాయి. బుడాపెస్ట్‌కు వచ్చే టూరిస్టులు ఆ వెచ్చని నీటిలో సేదతీరుతారు. మా క్యాబ్ డ్రైవర్ మమ్మల్ని 1918లో నిర్మించిన గిల్లెర్ట్ థర్మల్ బాత్‌కు తీసుకువెళ్లాడు. మేం స్నానం చేయలేదు కానీ.. ఆ పరిసరాలు చూసి, ఫొటోలు తీసుకుని వచ్చేశాం.

డాన్యూబ్ నది మీద 1840లలో కట్టిన మొదటి వంతెన చెయిన్ బ్రిడ్జ్. బుడా, పెస్ట్ నగరాలను తొలిసారిగా కలిపిన వారధి ఇదే. ఈ నగరంలో ఎత్తయిన భవంతులేవీ కనపడవు. నగరంలో అత్యంత ఎత్తయిన కట్టడాలు రెండే రెండు. ఒకటి సెయింట్ స్టీఫెన్స్ బాసిలికా, మరొకటి హంగరీ పార్లమెంటు భవనం. రెండూ కూడా 96 మీటర్ల ఎత్తే ఉంటాయి. హంగరీ దేశం క్రీ.శ. 896లో ఉనికిలోకి వచ్చింది. కాబట్టే ఆ రెండు భవంతులూ 96 మీటర్లు ఉంటాయని అంటారు. మేం బుడాపెస్ట్ వెళ్లింది జనవరి నెలలో. కానీ ఈ నగరాన్ని చూడటానికి మంచి సమయం.. మే నెల నుంచి అక్టోబర్ వరకు. మిగతా నెలల్లో వాతావరణం మరీ చల్లగా ఉంటుంది. బుడాపెస్ట్ ప్రజా రవాణా వ్యవస్థ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 1866లో మొదలైన ట్రామ్ సర్వీసు నేటికీ విజయవంతంగా నడుస్తున్నది. 1896లో బుడాపెస్ట్‌లో మొదలైన మెట్రో రైలు యూరప్ ఖండంలోనే అత్యంత పురాతనమైనది. ఈ మెట్రోను యునెస్కో హెరిటేజ్ సైట్‌గా గుర్తించారు. సిటీ బస్సులకైతే కొదవే లేదు. చార్జీలూ చవకే. బుడాపెస్ట్‌లో మరో ఆకర్షణ రూయిన్ బార్లు. రెండో ప్రపంచ యుద్ధం, తర్వాతి పరిణామాల్లో బుడాపెస్ట్‌లో కొన్ని భవంతులు శిథిలం అయ్యాయి. ఆ పాడుబడ్డ భవనాలనే ప్రత్యేక థీమ్ బార్లుగా మార్చారు. ఇవి ప్రతి రాత్రీ సందర్శకులతో కిక్కిరిసిపోతాయి.

**పాదరక్షలు.. రక్తపు మరకలు**

మర్నాడు ఉదయం క్యాబ్‌లో కూర్చునేసరికి సన్నగా ముసురు మొదలైంది. మూడు అంచెల దుస్తులు ధరించినా చలి వణికిస్తూనే ఉంది. మా డ్రైవర్ చెయిన్ బ్రిడ్జి దాటి డాన్యూబ్ నది అంచున ఉన్న రోడ్డు పక్కన ఆపాడు. రెండు గొడుగులు ఇచ్చి ఇక నడవమన్నాడు. మాకేమో చలికి వేళ్లు వంకర్లు పోతున్నాయి. కొద్ది దూరం నడిచాక.. జనం గుమికూడి ఉన్నచోట ఆగమన్నాడు. అక్కడ నేల మీద చెల్లాచెదురుగా కొన్ని బూట్లు పడున్నాయి. దగ్గరికి పోయిచూస్తే కానీ నిజం బూట్లు కావని తెలియలేదు. అవి ఇనుముతో చేసిన బూట్ల బొమ్మలు. రెండో ప్రపంచ యుద్ధంలో డాన్యూబ్ నది ఒడ్డున ఊచకోతకు గురైన యూదుల స్మారకార్థం.. హంగరీకి చెందిన కాన్ తోగే అనే సినిమా దర్శకుడు గ్యులా పార్ అనే శిల్పి కలిసి సృష్టించిన 'ద షూస్ ఆన్ ద డాన్యూబ్ బ్యాంక్' అది. వందలాది యూదులను ఆ నది ఒడ్డున నిలబెట్టి నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపే ముందు.. ఆ పాదరక్షల్ని ఎవరికైనా అమ్ముకోవచ్చు అనే ఉద్దేశంతో అక్కడ వాటిని విడిపించిందట హంతక ముఠా. ఆ చీకటి రాత్రి నాజీల తూటాలకు నేలకొరిగిన యూదులను తలచుకుంటూ, ఆ బూట్లలో పుష్పాలుంచి భారమైన హృదయంతో అక్కడి నుంచి కదిలాం.



అక్కడికి కూతవేటు దూరంలోనే.. హంగేరియన్ పార్లమెంటు భవనం ఠీవిగా దర్శనమిచ్చింది. 1902లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవంతి యూరప్ ఖండంలోనే అతి పెద్ద పార్లమెంటు భవనం కూడా. భవంతి ఆవరణలో 88 మంది హంగేరియన్ పాలకులు, రాజులు, మిలిటరీ కమాండర్ల విగ్రహాలు పెట్టారు. అందులో కొన్నిటి పేర్లు చదువుతూ ముందుకు సాగాం. అక్కడినుంచి నగరంలోని ప్రధాన షాపింగ్ ప్రాంతం వాసీ స్ట్రీట్‌కు తీసుకెళ్లాడు మా క్యాబ్ డ్రైవర్. అక్కడే కొంత షాపింగ్ చేసి, మధ్యాహ్న భోజనం కూడా చేశాం.

**హీరోస్ స్క్వేర్**

రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ పక్షాన నిలిచిన హంగేరియన్ పాలకులు సుమారు ఆరు లక్షల యూదులను ఊచకోత కోశారని చెప్పుకొచ్చాడు మా డ్రైవర్. యుద్ధం ముగిశాక రష్యా అధీనంలోకి వెళ్లింది హంగరీ. అప్పుడు, ఇంకోరకం హత్యాకాండ మొదలైంది. స్టాలిన్ నాయకత్వంలోని రష్యా కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాలు మరోరెండు లక్షల మంది హంగేరియన్ల ఉసురు తీశాయి. సుమారు నాలుగు దశాబ్దాల కమ్యూనిస్ట్ పాలన తరువాత.. 1980లో జరిగిన తిరుగుబాటు కారణంగా క్యాపిటలిస్ట్ ప్రభుత్వం వచ్చిందని వివరించాడు. ఆరోజు కూడా ఆకాశం మేఘావృతమైంది. అప్పుడప్పుడూ చినుకులు రాలుతున్నాయి. మాటల్లోనే బుడాపెస్ట్ నడిబొడ్డున ఉన్న హీరోస్ స్క్వేర్ చేరుకున్నాం. 1896లో హంగరీ సహస్రాబ్ది సందర్భంగా ఇక్కడే ఓ స్మారక చిహ్నం నిర్మించారు. 1932లో దీనికి హీరోస్ స్క్వేర్‌గా నామకరణం చేశారు. నలుదిక్కులా అందమైన భవంతులతో, స్క్వేర్ మధ్యలో ఒక భారీ స్థూపంతో ఆకట్టుకునేలా ఉంది ప్రదేశం. బుడాపెస్ట్‌లో చివరి రోజు సాయంత్రం మిత్రులమంతా డాన్యూబ్ నది ఒడ్డున కూర్చున్నాం.

ప్రపంచంలోనే అత్యధికంగా.. పది దేశాల గుండా ప్రవహించే మహానదిలో నిర్మలంగా పారుతున్న ఆ నీటికేసి చూస్తే.. ఇజాల మత్తులో పడి మూర? పుమానవులు ఈ నదిలో ఎంత నెత్తురు పారించారో కదా అనిపించింది. మనసు చివుక్కుమంది.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !







సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**శామీర్‌పేట్ లేక్..** హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హోటళు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

**డిండి..** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ..** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి..** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు.. 'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4 గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకూర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చెర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..**నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.


**సిటీ చుట్టూ థీమ్‌లు..** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**బ్బురపరిచే పార్కులు..** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.


దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
శనివారం 25 అక్టోబర్2025

# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి – హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్‌ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత – పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యాపర్ థ్కైరాయిడిజం అన్ని రకాల హైపర్



థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్యాపోథ్కైరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హాషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళు ్ళ మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.



# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్దకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది.

# ఒంట్లో వేడిని తగ్గించే చిట్కాలు ఏంటో తెలుసా..?

హైదరాబాద్: వేసవి కాలంలో సాధారణంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ ఎండలవల్ల శరీర ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీనివల్ల ఒళ్లు అలసిపోయి నీరసం ఆవహిస్తుంది. మరి ఈ పరిస్థితి రావద్దంటే శరీర ఉష్ణోగ్రతలు పెరుగకుండా చూసుకోవాలి. కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా శరీర ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు. మరి ఆ చిట్కాలు ఏంటో ఒకసారి చూద్దామా..?

ఒంటికి వేడిచేసే ఆహార పదార్థాలైన పుల్లటి పండ్లు, బీట్‌రూట్‌లు, క్యారెట్‌లను వేసవిలో ఎక్కువగా తినకూడదు. దానిమ్మ పండులో శరీరంలో వేడిని తగ్గించే లక్షణం ఉంది. రెండుమూడు రోజులకు ఒకసారైనా దానిమ్మ గింజలు తినడం లేదా దానిమ్మ రసం తాగడంవల్ల శరీరం చల్లగా ఉంటుంది. నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా కూడా శరీరం చల్లబడుతుంది. రోజూ ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దు తిరుగుడు నూనెతో శరీరానికి మర్ధన చేసుకుని స్నానం చేయడంవల్ల శరీరం చల్లబడుతుంది. రోజూ రెండు కప్పులు తాటి బెల్లం కలిపిన నీళ్లను తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు. క్రమం తప్పకుండా ఎర్ర మందారం టీ తాగడంవల్ల శరీర ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.



# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... – యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. –అజీర్తి, మలబద్ధకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు. ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చుట.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101